బీటీరోడ్డు వేశారు.. ఫ్లైఓవర్ మరిచారు

- గుంతల మయంగా బుద్ధయచెరువు అలుగు
- ఫ్లై ఓవర్ ను మరచినకాంట్రాక్టర్అధికారులు.



నవతెలంగాణ బాలానగర్
బాలానగర్ మండలం జాతీయ రహదారి నుండి వీరన్న పల్లి తండా వరకు రూ.11 కోట్ల 50 లక్షల వ్యయంతో జడ్చర్ల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంజూరు చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో ముద్దాయి చెరువు అలుగుపై నీటి గుంతలు ఏర్పడ్డాయి.దీంతో రాకపోక వాహనదారులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ డివిజన్ ఇంజనీర్ చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

సోమవారం | జూలై 08. 2024 | www.navatelangana.com

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ - మహమ్మదాబాద్
నిజమైన స్నేహితులంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చింది అంటే అరక్షణం కూడా ఆగరు. వెంటనే స్పందించి ఆర్థిక సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువ వెంటనే చాటుకుంటారు.జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ మహమ్మదాబాద్ 1994-95 కు చెందిన 10వ తరగతి బ్యాచ్ కి చెందిన మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన తిరుమలయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితులు తిరుమలయ్య చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకుంటూ50 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో తిరుమలయ్య కుటుంబ సభ్యులకు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని మృతుని కుటుంబానికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో అంజిరెడ్డి, చెన్నకేశవులు, శ్రీనివాసులు, వెంకటేష్, శ్రీనివాస్,వెంకటయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ కుల అసమానతలపై ఉద్యమించాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



నవతెలంగాణ-మహబూబ్ నగర్
దోపిడీకి కులఅసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు.ఆదివారం మూసాపేట మండల కేంద్రంలో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.శిక్షణ తరగతులు మండల కార్యదర్శి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించాడు.శిక్షణ తరగతులకు హాజరైన సీఐటీయూ రాష్ట్ర నాయకులు గోపాల్ మాట్లాడుతూ సమాజంలో దోపిడీకి వ్యతిరేకంగా,కుల అసమానతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ కార్యకర్తలు అంతా ఉద్యమించా లన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కూడా కులవ్యవస్థ, అంటరానితనం కొనసాగుతోందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను చదివి పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని చేప్పారు.అనంతరం15 మందితో కేవీపీఎస్ నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా కురుమూర్తి,వెంకటరాములనుఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొండన్న ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, ఎం మాణిక్యంరాజు,,ఎం కురుమయ్య, లక్ష్మీదేవి,కార్యకర్తలు, నాగన్న, హనుమంతు,జంగాల ఆంజనేయులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి'



నవతెలంగాణ జడ్చర్ల
ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ నర్సులు అందుబాటులో ఉండాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి. జగన్, వసియా బేగం అన్నారు. వ్యవసాయ మార్కెట్ బాదేపల్లి సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలన్నారు.అదేవిధంగా సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జులై 10 నుంచి ఐద్వా. వ్యవసాయ కార్మిక సంఘం సంఘాల ఆధ్వర్యంలో సర్వేలు చేపడతామని సందర్భంగా తెలిపారు. వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు. కార్యక్రమంలో సంధ్యారాణి, లలిత.,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటే అకాడమీ విద్యార్థులకు బెల్ట్‌ల ప్రదానం



నవతెలంగాణ- జడ్చర్ల
మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు బెల్ట్స్ ప్రధానం ఆదివారం లింగంపేట్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహి ంచారు. దీనిలో లింగంపేట్ గ్రామానికి చెందిన విద్యార్థులు పాల్గొని కరాటేలో ప్రణవికి ఆరెంజ్ బెల్ట్, మధుప్రియ,హర్షిత,అక్షర,ఐశ్వర్య మనోహర్,శిల్పలకుఎల్లో బెల్ట్స్ సాధించినట్లు అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ్ గౌడ్ తెలిపారు.కరాటే లో బెల్ట్ సాధించిన విద్యార్థులకు ఫౌండర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ శ్రీనివాస చారి, మాస్టర్ శివకుమార్ యాదవ్ లు బెల్ట్స్,సర్టిఫికెట్ అందజేశారు.

' డబల్ బెడ్‌రూమ్ సమస్యలు పరిష్కారించాలి '

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
దీవిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలని సమస్యలు పరిష్కారించాలని , రోడ్డు మరమ్మతులు చేయాలని, ఇంటర్నల్ రోడ్లు విధిదిపాలు, మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, సలహా దారులు నల్లవెల్లి కురుమూర్తి ,వి రాఘవేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కమిటీ ముఖ్యనాయకుల సమావేశం అంబదాస్ అధ్యక్ష తన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో 1024 ఇండ్లు ఉన్నాయని అక్కడ మౌలిక .సౌకర్యాలైన మహబూబ్ గర్ నుంచి డబల్ బెడ్ రూమ్ కాలనీ కి వెళ్లే రోడ్డు శిథిలావస్థలో చేరుకొని రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద మూడు ఫీట్ల నీళ్ళు నిలుస్తున్నయని రాకపోకలకు తీవ్ర అంతారాయంకలుగుతుందన్నారు. బ్రిడ్జి కింద వీధిలైట్లు ఏర్పాటు చేసి శిథిలావస్థలో ఉన్న రోడ్డును మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. డబల్ రైల్వే స్టేషన్ ముందల ఉన్న మెయిన్ రోడ్డు పక్కకు ఆనుకొని ఉన్న పాతబావి అత్యంత ప్రమాదకరంగా ఉందన్నారు. దానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ కాలనీలలో వీధిలైట్లు సక్రమంగా లేనియెడల విషపురుగులు అయినటువంటి పాములు జెర్రెలో విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయన్నారు. కావున ఇంటర్నల్ సీసీ రోడ్లు మురికి కాలువలో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాలనీవాసులందరూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి రాజ్ కుమార్ ,బస్వరాజ్ ,వంటల వెంకటేష్, కేశవులు, భాస్కర్, ఆదివిష్ణు, నవాబ్ ఖాన్ , నిఖిల్ పాల్గొన్నారు.



మారుతున్న రాజకీయం

- బీఆర్ఎస్ నుంచి ఆగని వలసలు
- బరోసా ఇవ్వని దిద్దుబాటు చర్యలు
- కాంగ్రెస్ గూటికి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- దిక్కుతోచని స్థితిలో జడ్పీ చైర్మెన్ సరిత తిరుపతయ్య
- మిగిలింది అలంపూర్ ఎమ్మెల్యే ఒక్కరే
- కాంగ్రెస్‌కు పూర్వవైభవం





శాసనసభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి వలసలు మొదలై నేటికీ కొనసాగుతున్నాయి. ఆపార్టీ అదినాయకత్వం బరోసా ఇచ్చే కార్యక్రమాలు ఎన్ని చేసినా.. ఫలితం లేకుండా పోతున్నది. సర్పంచు స్థాయి నుంచి ఎమ్మెల్యేల స్థాయి వరకూ పార్టీ మారుతూ ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులను ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు 12 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ అలంపూర్, గద్వాల నియోజకవర్గాలలో మాత్రమే గెలిచింది. తాజాగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య డైలామాలో పడ్డారు. ఆమెకు ప్రాధాన్యత కల్పిస్తామని చెబుతున్నా... ఆమె నిరాశా నిస్పృహలో ఉన్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ఎన్ని దిద్దుబాటు చర్యలు చేపట్టినా వలసలు ఆగడం లేదు. ముఖ్యంగా గత ఎమ్మెల్యేల అహంకార పూరిత విధానల వల్లనే బీఆర్ఎస్ తుడుచుకు పెట్టుక పోయిందనేది నిర్వివాద అంశం. అయినామాజీ ఎమ్మెల్యేలలో మార్పు రాలేదు. శాసన సభ ఎన్నికల ఫలితాలు వచ్చి నెల రోజులు కాకముందే ఆపార్టీపై శాపనార్థాలు పెడుతూ వచ్చారు. ముఖ్యంగా 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతుందని హెచ్చరికలు చేశారు కూడా.. ఇలాంటి హెచ్చరికలు, అనాలోచిత విధానల వల్ల పార్టీ కిందిస్థాయిక్యాడర్ ఆలోచనలోపడ్డారు.ఇప్పటికే మహబూబ్‌నగర్ మేజర్ మున్సిపాల్టీని కాంగ్రెస్ కైవసం చేసుకోగా రెండు రోజుల క్రితం అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. బీఆర్ఎస్ ఎంత అభివృద్ధి చేసినా ఆపార్టీ నాయకుల విధానాలతో విసిగిపోయిన నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడు తున్నారు. ప్రస్తుతం బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్ నుం చి కాంగ్రెస్‌లో చేరారు. ఇక అలంపూర్ ఎమ్మెల్యే ఒక్కరే బీఆర్ఎస్‌లో ఉన్నారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సైతం కాంగ్రెస్ వైపు వెళ్లే అకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

భరోసా ఇవ్వని దిద్దుబాటు చర్యలు

బీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు దిద్దుబాటు చర్యలు చేపట్టింది ముఖ్యంగా నియోజక వర్గాల వారిగా విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేశారు.స్వయంగా కేటీఆర్ వచ్చి బరోసా ఇచ్చినా... కార్యకర్తల వలసలు ఆగడం లేదు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆపార్టీ అదినేత కేటీఆర్ స్వయంగా మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి వేదిక మీద ఉన్న నాయ కులు సైతం పార్టీ మారినా బీఆర్ఎస్‌కు ప్రజాబలం ఉంటుందని చెప్పారు.దీంతో మాజీ ఎమ్మెల్యేల పట్ల ఆయనకు ఉన్న నమ్మకం ఏపాటిదో తెలుస్తోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదు. రుణమాఫీ, రైతుబంధు, ఫించన్లు తదితర పథకాలు అమలు అయితే బీఆర్ఎస్ ఇంకా నిర్వీర్యమయ్యే అవకాశాలున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాల్లో విద్యా వైద్యం పర్యటక అభివృద్ధి పై దృష్టి : మంత్రులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ఉమ్మడి జిల్లాలో విద్యా వైద్యం పర్యాటక రంగ అభివృద్ధిపై అధికారులు శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలనిరాష్ట్ర మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు శాసన సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి కి ,పెండింగ్ సమస్యలపై చర్చించి నివేదించేందుకు అందరి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యమంత్రికి వివరించేందుకు సమావేశం లో చర్చించినట్లు ఆయన తెలిపారు.సమావేశం లో 2004-05 సంవత్సరం నుండి ఇప్పటి వరకు మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తి పోతల పథకం,నెట్టెం పాడు,భీమా ,కోయల్ సాగర్,లక్ష్మి దేవి పల్లి రిజర్వాయర్‌లు గత ప్రభుత్వాలుపనులు నిర్లక్ష్యం చేశారని, పట్టించు కోలేదన్నారు.పాలమూరు రంగా రెడ్డి ఎత్తి పోతల పథకం పనుల పై చర్చించారు. పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం మహబూబ్‌నగర్,నారాయణపేట,వికారాబాద్,నాగర్ కర్నూల్, నల్గొండ 6జిల్లాలోని 19 నియోజక వర్గాలు,71 మండలాలలోని 12 లక్షల 30 వేల ఎకరాలకు నీరు అందించేందుకు,పారిశ్రామిక సంస్థలకు నీరు సరఫరాకు,హైద్రాబాద్ నగరం తో సహా 1226 గ్రామాలకు నీరు సరఫరాకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిఒతల పథకం ప్రతిపాదించినట్లు తెలిపారు.పర్యావరణ అనుమతులు లేకుండా మొదటి దశలో తాగు నీటి సరఫరాకు ఈ పథకం పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. పర్యా వరణ అనుమతుల తో పాటు ఎత్తి పోతల పథకంను పూర్తి చేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు.పాలమూరు ఎత్తి పోతల పథకం లో బాగంగా నార్లా పూర్, వట్టెం, కరివేన, ఏదుల రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి చేసినట్లు తెలిపారు.ఉద్దండపూర్ రిజర్వాయర్ పనులు 60 శాతం పూర్తి అయినట్లు,మిగతా రిజర్వాయర్ పనులు 95 శాతం,పంపు హౌజ్ పనులు 80శాతం పూర్తి చేసినట్లు తెలిపారు.ఉద్దండ పూర్ రిజర్వాయర్ కు సంబంధించి అర్ ఆండ్ అర్ పూర్తి చేయాలని సమావేశం లో కోరారు. ప్రాజెక్ట్ ప్రతి పాదిత వ్యయం 35,200 కోట్ల రూ.లో నుండి55 వేల కోట్ల రూ.లకు పెరిగిందని మంత్రులు దామోదర రాజ నర్సింహ,జూపల్లి కృష్ణా రావు తెలిపారు.శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి రోజు రెండు టిఎంసీల కు 60 రోజులు నీటిని తోడిఎత్తి పోయలన్నారు.డిండి కి ఏదుల,లేదా వట్టేంద్వారా కాకుండా 1/2 టి.యం.సి నీ శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి తీసుకుంటే రోజు రెండుటి.యం.సి.లు, వస్తాయని సూచించారు. ప్రాజెక్టులు సంబందించి చేయ వలసిన పనులు ,ప్రతిపాదిత వ్యయం బడ్జెట్ గురించి నివేదిక రూపొందించాలని సమావేశం లో పాల్గొన్న ఎంపీ.మల్లురవి,పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆస్పత్రుల నియంత్రణ అథారిటీగా పనిచేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఎంతో అవకాశం ముందన్నారు.సమావేశం లో ఉమ్మడి జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలు ఐదో మందిజిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు ,వివిధ శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

సీఎంకు సమాచారాన్ని క్లుప్తంగా అందిద్దాం: ఎమ్మెల్యే యెన్నం



నవతెలంగాణ-మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ జిల్లా కు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి మనం ఇచ్చే సమాచారాన్ని క్లుప్తంగా అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమీక్షా సమావేశం లో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు తో కలిసి ఆయన పాల్గొని మాట్లా డుతూ ప్రతి ఆస్పత్రి కి కావలిసిన నిర్వాహణ కోసం నిధులు ఇవ్వాలని, రెడ్ క్రాస్ లయిన్స్ క్లబ్ లాంటి సంస్థల సేవలు వినియో గించు కోవాలని, వారు సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే ఆసుపత్రి ముందు ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంచేపట్టిన ఆసుపత్రి కి స్వంత నిధులు కూడా సమకూర్చుకునే అవకాముందన్నారు.ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాలని మంత్రులను కోరారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ కు కావల సిన ప్రతి సమాచారం క్లుప్తంగా ముఖ్య మం త్రికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యకు సంబంధించి ఎలాంటి అవసరాలు ఉన్నా యన్నారు. హాస్టల్స్, కావాల్సిన కనీస మౌళిక వసతులు, కాలేజ్ భవనాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, బోధనా సిబ్బంది తదితర అంశాలపై ఎస్టిమేషన్ సిద్ధం చేసి సియం గారికి అందించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి,ఎస్పీ డి జానకి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పర్నికారెడ్డి,వాకిటి శ్రీహరి, జి.మధు సుధన్‌రెడ్డి వి.శంకర్, అనిరుధ్ రెడ్డి ,రాజేష్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, వంశీకృష్ణ , కసిరెడ్డి నారాయణ రెడ్డి , మేఘా రెడ్డి, బండ కృష్ణ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్,గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి సరిత, మాజీశాసన సభ్యులు సంపత్ కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

10న కార్మికుల కోరిక దినాన్ని జయప్రదం చేయండి :సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్
సీఐటీయూ అల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జూలై 10వ తేదీన కార్మికుల కోరిక దినములు కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధగాలన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జూలై 10న దేశవ్యాప్తంగా కార్మికుల కోరికల దినం డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. మండల కేంద్రాలు నియోజకవర్గ కేంద్రాలు జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని కురుమూర్తి తెలిపారు. ప్రధానంగా బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ ను, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ లను వేలం వేయడం నిలుపుదల చేయాలన్నారు. కార్మికు లందరికీ సమాన వేతనం 26,000 అమలు పరచా లన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జీఓ లను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.మీసేవ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలుపరచాలి. మెడికల్ అండ్ సేల్స్ స్టేటరీ వర్కింగ్ రూల్స్ రూపొందించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఇందులో బవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు దామాయపల్లి వెంకటయ్య , యాదయ్య రాములు గోపాల్ ,వర్ధగాలన్న తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని మానవీకరించేదే కవిత్వం



నవతెలంగాణ -మహబూబ్‌నగర్
యుద్ధంలో పావురం కవితా సంపుటి పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక అల్మాస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సభకు పాలమూరు అధ్యయనవేదిక మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఏ. తిమ్మప్ప, నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎం వెంకట్‌రాములు అధ్యక్షత వహించారు. పాలమూరు అధ్యయన వేదిక నాయకులు కేసి వెంకటేశ్వర్లు ఆహ్వానం పలికిన ఈ సభకు ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కే.శివారెడ్డి పుస్తకావిష్కర్తగా పాల్గొన్నారు. కవి యాకుబ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆచార్యకే శివారెడ్డి మాట్లాడుతూ ఖలీల్ కార్మిక రంగ నాయకుడిగా ఉద్యమకారుడిగా అనేక సమస్యలపై పనిచేస్తూ కవిత్వం రాయడం అభినందనీయమన్నారు. సులభమైన భాషల్లో ప్రజల సమస్యల్ని కవిత్వీకరించడం చేశారన్నారు. తన కవిత్వంలో అమరుల త్యాగాలను ఎత్తి పట్టడం నుంచి అమ్మ ప్రేమను పంచే దాక సాగిందన్నారు. కవి యాకుబ్ మాట్లాడుతూ పుట్టిన సామాజిక వర్గాన్ని కేంద్రం చేసుకొని ఇవాళ్ళ విద్వేషాలు రెచ్చగొడుతున్న సందర్భంలో ముస్లిం సామాజిక తరగతి నుండి కవిత్వం రాయడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. మతం కాదురా మనం మనసులమని గొంతెత్తి చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.ఖలీల్ కవిత్వాన్ని అందరూ చదవాలని ఆయన పిలుపునిచ్చారు.పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. రాఘవాచారి మాట్లాడుతూ ఖలీల్ అనేక సందర్భాలలో రాసిన కవిత్వాలను వడిసి పట్టుకుని కవితా సంపుటి తేవడంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి కృషి ఉందని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి టీఎఫ్‌టీ యూ రాష్ట్ర అధ్యక్షులు, విత్రిచానల్ ఎండి కాచం సత్య నారాయణ ప్రముఖ సామాజిక వేత్త అనీఫ్ అహ్మద్, రెహమాన్, కవి జనజ్వాల, వల్లభాపురం జనార్ధన్, ఖాజా మైనద్దీన్, లుంబిని లక్ష్మణ్ గౌడ్, జ్ఞాన భారతి లక్ష్మణ్, తెలంగాణ జేఏసీ నాయకులు రాజేందర్‌రెడ్డి, కేఎన్‌పిఎస్‌నాయకులు చంద్రశేఖర్, కెఎన్‌పీ ఎస్ నాయకులు బండారి లక్ష్మణ్, టిఎఫ్‌టీ యూ నాయకులు విజయకుమార్, యాదగిరి, జి గట్టన్నఫరీద్‌పూర్‌సుప్రియ, నాగలక్ష్మి, సీపీఐ నాయకులు బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు వేణు గోపాల్, సీపీఐ(ఎం) నాయకులు వెంకట్ రాములు, ఐఎఫ్టియు నాయకులు అరుణ్ కుమార్, టీపీఎఫ్ నాయకులు బుచ్చారెడ్డి, భూషణ్, గాయకులు జక్కగోపాల్ పద్మావతి శ్యామల సురేష్, ప్రముఖ కళాకారుడు అమరచింత వెంకట్ రాములు పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఐ నారాయణ, మైనార్టీ నాయకులు జబ్బర్ ముజాహిద్, ఖలీద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి అరాచకాన్ని ప్రజలు మరిచిపోలేదు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి పేరిట నియోజకవర్గంలో చేసిన అవినీతి, అరాచకాన్ని ఇంకా ప్రజలు మరిచిపోలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై మాజీ మంత్రి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. డబ్బులు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ లు అమ్ముకున్న చరిత్ర మీదన్నారు. డబుల్ బెడ్ రూంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి మా కార్యకర్తలపై కేసులు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి పేరుమీద కోట్లాది రూపాయలను తిన్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా పలు పనులకు శంకుస్థాపన చేశారని విమర్శించారు.ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు తెలిపారు.మీ ఫ్లెక్సీలు తీయడం మాకు అవసరం లేదన్నారు. గత పదేళ్ల పాలనలోప్రతిపక్షాల ఫ్లెక్సీలు లేకుండా చేశారని ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీతో బేరం కుదుర్చుకొని నియోజకవర్గంలో కేవలం 13వేల ఓట్లు సాధించుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. సమా వేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భవిష్యత్తులో సౌత్ జోన్ టోర్నీ నిర్వహిస్తాం



నవ తెలంగాణ మహబూబ్‌నగర్
జిల్లా కేంద్రంలో అందరి సహకారంతో 10వ రాష్ట్రస్థాయి జూనియర్ అండర్-19 బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు మహబూబ్‌నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఎండీబీఏ) అధ్యక్షుడు ఎస్.శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు రాష్ట్రస్థాయి టోర్నీ కేటాయించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు..ఈ టోర్నీలో తెలంగాణ వ్యాప్తంగా 140 మంది బాల, బాలికలు హాజరైనట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి, భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇక్కడ టోర్నీ నిర్వహణను చూసి బ్యాట్ ప్రతినిదులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో సౌత్ జోన్ ర్యాంకింగ్స్ టోర్నీ నిర్వంచడానికి అవకాశం ఇస్తామన్నారు. భవిష్యత్తులో సౌత్ జోన్ లేదా ర్యాంకింగ్స్ టోర్నీని మరింతగా విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ టోర్నీలో ప్రతిభ కనబరిచిన 10 మంది బాల,బాలికలు సెప్టెంబర్ 4 నుంచి ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్లో జరిగే జాతీయస్థాయి చాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా జాయింట్ సెక్రటరీ ఎల్. రవికుమార్ వ్యవహరిస్తారని తెలిపారు. సమావేశంలో ఎండీబీఏ ప్రధానకార్యదర్శి రవికుమార్,ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, విజయ్‌రెడ్డి,సాదత్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్,ఉదయ్‌రెడ్డి, నాగరాజు గౌడ్,నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశంలో ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-బాలానగర్ /రాజాపూర్
బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల అతిథి గృహంలో ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమానికి బాలానగర్. రాజాపూర్ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.గిరిధర్ రెడ్డి కుమారుడు అభిమన్యు రెడ్డి ఆహ్వానం మేరకు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ ఏ నరసింహులు. డీసీసీబీ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మోతిగానాపూర్ మాజీ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, రాజాపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్,నేరళ్లపల్లి ఎంపీటీసీ లింగు నాయక్,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అనాథాశ్రమంలో అన్నదానం



వనపర్తి రూరల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని చేయూత అనాథాశ్రమం లో మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నదానం చేశారు. ముం దుగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వా ల కృష్ణ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీల్లో ఉన్న 59 ఉపకులాలకు సామాజిక న్యాయం చేకూర్చే విధంగా ఎస్సీల వర్గీకరణతో పాటు సమాజంలో ఉన్న అనేక రుగ్మతలపై 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకు లు కేశవులు , ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోరెల్లి వెంకటయ్య, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గంధం భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిల్ కుమార్, అనాథాశ్రమం నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

వనపర్తి

సోమవారం | జూలై 8, 2024 | www.navatelangana.com

డోలారోహణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఆత్మకూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మనవ రాలు డోలరోహన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే చిటెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్‌ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్‌యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

- మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ- మదనాపురం

బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడ వద్దని అందరికి అండగా ఉంటానని మాజీ జెడ్పీటీసీ మహానంది కృష్ణయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి బాసటగా నిలిచారని వెల్లడించారు. బీఆర్ఎస్ పథకాలను అమలు చేస్తూ మరోపక్క పార్టీని కాపాడుకుంటూ వచ్చారన్నారు. ఇటీవల మార్పు కోరిన జనం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు కురిపించిన కాంగ్రెస్ పాలకులు నేడు హామీలకు ముసుగులు కప్పి పాలనను పక్క దోవ పట్టిస్తున్నారని అలాంటి వాటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. అధికార పార్టీ అంటూ కొందరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్లారని అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. పార్టీని నమ్ముకుంటు ముందుకు సాగుతున్న ప్రతి కార్యకర్తకు ఆల అధ్వర్యంలో భద్రత కల్పించి ధైర్యంగ నిలబడుతామని సూచించారు. కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ బలోపేతానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఏపీ సీఎంను కలిసిన వనపర్తి నాయకులు



ఎన్టీఆర్‌భవన్ వద్ద టీడీపీ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

టీటీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బీ.రాములు, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, కొల్లాపూర్ తాలూకా ఇన్‌చార్జ్ సుధాకర్ ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్‌భవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాలు తనకు రెండు కళ్ల లాంటివి అని, తెలుగు జాతి ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని అన్నారు. ఏపీలో టీడీపీ విజయానికి తెలంగాణ టీడీపీ శ్రేణులు పరోక్షంగా కృషిచేశారని, ఎన్నికల గెలుపులో హైదరాబాద్ ఉన్న తెలుగువారు కీలకమని వారన్నారన్నారు. తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తామని వారన్నారు. చంద్రబాబును కలిసిన వారిలో ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాసులు, కొత్త గొల్ల శంకర్, గంధం కృష్ణయ్య, కాగితాల లచ్చన్న అప్పయ్యపల్లి బాలయ్య, ఆవుల నాగన్న ,దేశీ నరేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

వ్యక్తిగత దూషణలుమాని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలి

- బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలు మాని నియోజక వర్గ అభివద్ధికి పాటు పడాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరం జ్యోతి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి సూచించారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ నాగన్న యాదవ్, యూత్ అధ్యక్షుడు సూర్యవంశం గిరితో కలిసి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉనికిని కోల్పోతూ నిరంజన్‌రెడ్డిపై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. ప్రజల దృష్టి మరల్చడానికే కేవలం మాజీ మంత్రి పై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓడినా నిరంజన్‌రెడ్డి నిత్యం ప్రజలలో ఉంటూ మీరిచ్చిన హామీలను గుర్తు చేస్తూ విధానపరమైన విమర్శలు చేశారే కానీ వ్యక్తిగత దూషణలకు దిగలేదన్నారు. 8 నెలల సమయాన్ని వృధా చేస్తూ కేవలం ఢిల్లీ, హైదరాబాద్‌లో పైరవీలు చేసు కుంటూ, ఎమ్మెల్యేలతో విహార యాత్రలతో కాలం గడుపుతున్నారే తప్ప నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడడం లేదని విమర్శించారు. నియో జకవర్గంలో మాజీ మంత్రి పట్టు సాధిస్తూ అనుభవంతో పెండింగ్ పనుల కోసం కృషి చేస్తుంటూ తట్టుకోలేక ఒత్తిడికి గురై ఉనికిని చాటుకోవడానికి సమయం వృధా చేశారే తప్ప ఒకటంటే ఒకటి మీ మార్పు అభివృద్ధి సాధిం చారా అని ప్రశ్నించారు. గత నాయకులు నియోజకవర్గంలో అభి వృద్ధి లో పోటీ పెట్టుకుని పాటు పడ్డారని వారిని ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శనివారం జరిగిన పత్రిక సమావేశంలో నిరంజన్ రెడ్డి కేవలం రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు పార్టీ ఫిరాయింపుల పట్ల ఆయన వైఖరిని మాత్రమే ప్రస్తావించారన్నారు. బహిరంగ సభలలో ఈడీ, సీబీఐ, సీఐడీ, తీహార్ జైలు అంటూ నిత్యం నిరంజన్‌రెడ్డిని తిట్టడం పెట్టుకుంటే రాబోయే ఎన్నికలలో వనపర్తి ప్రజలు కర్రు కాల్చి మీకు వాత పెడతారన్నారు. ఎవరు ఎంత అభివృద్ధి సాధించారు, ఎవరు అవినీతికి పాల్పడుతున్నారో వనపర్తిలో చర్చించుకుందామని వారు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో చిట్యాల రాము, ఎం.శ్రీను, తోట శ్రీను, కృష్ణయ్య రాజు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనరసింహ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో ఆదివారం తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు, ఖర్చు చేసిన బిల్లులు గత మూడు నెలల నుంచి చెల్లించకపోవడంతో మధ్యా హ్న భోజన కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల హాస్టల్స్, కస్తూర్బా గాంధీ హాస్టల్ లకు ప్రభుత్వం సప్లై చేసినట్టు మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా ప్రభుత్వమే సరఫరా చేసి నెల నెల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కనీస మద్దతు ధరపై గ్యారెంటీ చట్టం చేయాలి

- ఢిల్లీ ఉద్యమంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సాగర్
- రైతు శిక్షణ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ -వనపర్తి

దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై పార్లమెంట్‌లో గ్యారెంటీ చట్టాలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నాగవరం తండా రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతుల శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో అనేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకే రైతన్నలు ఢిల్లీలో ఉద్యమం చేపట్టారన్నారు. రైతులు చేసిన పోరాటానికి ప్రధాని మోదీ దిగొచ్చి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, ఢిల్లీ పోరాటంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పోరాటంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, పోరాటంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణ విమోచన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. రైతులపై కారు నడిపి వారి మృతికి కారుకుడైన కేంద్ర మంత్రి కొడుకుపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలన్నారు. ధరణి భూ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బర్, జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్ పాషా, ఎం.కృష్ణయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు దేవేందర్, భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న రైతు సంఘం నాయకులు, రైతులు



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సాగర్

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

- గ్రామ గ్రామాన జెండాల ఆవిష్కరణ
- ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కర్రెమ్మ గుడి ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య, సీనియర్ నాయకులు గోర్ల బలరాం మాట్లాడుతూ మందకృష్ణ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం, అసమానతలు రూపుమాపేందుకు, ఆత్మగౌరవం, హక్కుల కోసం నిలదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం అని అన్నారు. ఆత్మగౌరవం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల సంక్షేమం కోసం ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాల పూర్తి చేసుకుందన్నారు. ఈసందర్భంగా గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటనే సిగ్గు పడుతున్న వారు ఈ సమాజంలో నేడు గర్వంగా కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే ఇది మందకృష్ణ పుణ్యమేనన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చేపడుతునే వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పెంచేందుకు ఆయన ఆయన ఎంతో కృషి చేశారన్నారు. చిన్నపిల్లల గుండె జబ్బుల కొరకై ముఖ్యమంత్రితో చర్చించి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు అందించారని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయనకు రుణపడి ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, గట్టు స్వామి, కొమ్ము చెన్నయ్య ఎండి బాలయ్య చుక్క సతీష్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, బీసీ సంఘం నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

జంగమాయపల్లి, బలిజపల్లిలో...

వనపర్తి జిల్లాలోని జంగమయ్యపల్లి, బలిజపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ, రాష్ట్ర నాయకులు కేశపాక కేశవులు, బోరెల్లి వెంకట య్య, వనపర్తి జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షుడు గంధం భగవంతు , జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సిరిల్ కుమార్ హాజరై 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్తానం, దళిత బహుజనులకు, సమాజంలో వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, మన్యం, కరుణాకర్, కళాకారులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో...

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ఆవిర్భా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు ములకలపల్లి నాగరాజు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, రాష్ట్ర సీనియర్ నాయ కులు మంద నర్సింహ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతనం రూపుమాపేందుకు, ఆత్మగౌరవం, హక్కుల కొసం నినదిస్తూ ఏర్పడినదే దండోరా ఉద్యమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు దయపు రవివర్మ , ఎమ్మెస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవుని మహేష్, దయ్యపు కృష్ణ, అభిషేక్, ఎల్లయ్య గణేష్, నందీశ్వర్, సింహాద్రి , కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా నాయకులు మ్యాతర్ల జగదీష్ మాట్లాడుతూ మాదిగలు చైతన్యం కావడానికి ఎమ్మార్పీఎస్ ఎంతో తోడ్పడిందని తెలిపారు. ముప్పై సంవత్సరాలు అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగల ఎదుగుదలకు ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీష్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల నాయకులు కోటేశ్వర్, నాగేంద్రం, రాజు, మహేష్, నరేష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలో ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జానకి రాములు, అజ్జ పాగ లక్ష్మణ్, ఏ.మాసన్న, బాల్యమన్యం, పాపారాయుడు, లెక్చరర్ కురుమూర్తి ,ఘనపురం శ్రీనివాసులు ,గాలి పంపు శ్రీనివా సులు, సోంబాబు, కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

అమరచింత మండలంలో...

అమరచింత: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు మాదిగ దండోరా శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ లోని అం బేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, మండల ఇన్‌చార్జి అజపాగు మాసన్న, పట్టణ అధ్యక్షుడు జె. ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా కొత్త బస్టాండ్ వద్దకు చేరుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ మాదిగల అందరూ ఐక్యతతో ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాదిగల వర్గీకరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో వత్తిడి తెచ్చి సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండ ల నాయకులు శ్యాంకుమార్, ప్రేమ్ కుమార్, కురుమన్న, రఘు, పెద్ద బాలరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి మండలంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



వీపనగండ్ల మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు



అమరచింతలో...



ఆత్మకూరులో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



మదనాపురంలో...

గదుల నిర్మాణానికి గ్రహణం..

- నత్తనడకన మన ఊరు మనబడి పథకం పనులు
- సరిపడ గదులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణానికి గ్రహణం పట్టింది. గత ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం కింద మండలంలోని వివిధ పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. అందులో ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు రెండు గదులు, అదేవిధంగా మోట్లంపల్లి పాఠశాలకు రెండు, గుంటుపల్లి పాఠశాలకు ఒక గది, ఆత్మకూరు పట్టణంలోని బాలుర పాఠశాలకు ఒక గది మంజూరు కాగా ఆ యా పాఠశాలల్లో గదుల నిర్మాణాలు పనులు ప్రారంభించారు. దాదాపు అన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మాణం కోసం ఇదివరకు ఉన్న పాత పాఠశాల భవనాన్ని పడగొట్టారు. నూతన గదుల నిర్మాణ పనులు మొదట చకచగా కొనసాగాయి.

ప్రస్తుతం పనుల్లో పురోగతి లేక పోవడం, ఉన్న గదులను కూల్చి వేయడంతో మిగిలిన రెండు గదుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. పాఠశాలలో ఐదో తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పట్టికైనా అధికారులు పాలకులు స్పందించి అదనపు గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నారు.

నిరంకుశ విధానాలకు తగిన బుద్ధి చెప్పారు

- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలనరసింహ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నిరంకుశ విధానాలను అవలంభిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఎం.బాలనరసింహ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చి పాలించమని అధికారం ఇస్తే కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టి, ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి భారతదేశాన్ని 30 సంవత్సరాలు వెనక్కినెట్టారన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను చూసైనా కేంద్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ఆయన ఒకపక్క దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని చెబుతూనే మరోపక్క దేశంలో 80 కోట్ల మందికి ఉచిత ఆహారాన్ని ఇస్తున్నామని చెప్పడం అనేది వారు చేసిన అభివృద్ధికి అద్దం పట్టే విషయమని ఆయన ఎద్దేవ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మంత్రులుగా రాష్ట్రం నుంచి ఇద్దరు ఎన్నికయ్యారని ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులుగా గెలి చారని ఈసారైనా గతంలోగా కాకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులలో పెద్ద ఎత్తున తెలంగాణకి తీసుకురావాల్సిన బాధ్యత బిజెపి మంత్రులపైన ఎంపీల పైన ఉందని ఆయన తెలియజేశారు ఈ పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ గొప్ప పాత్రను నిర్వహించిందని ఎనిమిది స్థానాలు కాంగ్రెస్ గెలవడంలో తన వంతు పాత్రను ఎంతో చిత్తశుద్ధితో నిర్వహించిందని బాల నరసింహ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో ప్రజా ఉద్యమాలలో ముందుకు వెళ్తామని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వాళ్ళ ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకై వాళ్లతో కలిసి పని చేయడానికి ముందుకు సాగుతామని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల హామీని నెరవేర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవులు గౌడ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంజీ, ఎస్ఎండి ఫయాజ్, వార్ల వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు ఈ.నరసింహ, ఈర్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | జూలై 08, 2024 | www.navatelangana.com

మెగా డీఎస్సీని వాయిదా వేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కురుమయ్య



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మెగా డీఎస్సీని వాయిదా వేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కురుమయ్య కోరారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలన్నారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల చేశారని, ఈ టెట్ ఫలితాలలో అర్హత సాధించిన అభ్యర్థులకు డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి కేవలం 35 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయన్నారు. ఈ 35 రోజుల్లో డీఎస్సీకి సన్నద్ధం కావడం సాధ్యపడదన్నారు. టెట్ పరీక్షలో అర్హత సాధించినటువంటి నిరుద్యోగులకు డీఎస్సీ పరీక్ష రాయడానికి కనీసం మూడు నుండి ఐదు నెలల సమయం కావాలని, దానికి వీలుగా ప్రభుత్వం మెగా డీఎస్సీని వాయిదా వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డీఎస్సీని వాయిదా వేయకుంటే జూన్ 12 టెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు కచ్చితంగా నష్టపోతారని, వారికి నష్టం కలగకుండా అందరికీ సమన్వయం కలిగేటట్లు ప్రభుత్వం చూడాలన్నారు.

తాత్కాలిక ఉపశమనం కోసమే.. ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్



నవతెలంగాణ-కందనూలు

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంతో సంబంధం లేకుండా తాత్కాలిక ఉపశమన చర్యలుగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో బీసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ యూనిట్‌గా కాకుండా ఆ ప్రకటన తెలంగాణ అనేది యూనిట్‌గా ఆంధ్రకు 58 శాతం, తెలంగాణకు 42 శాతం ఆస్తులు, అప్పులు విభజన చేస్తు న్నారని విమర్శించారు. హైదరాబాద్ ఆంధ్రాలో విలీనం కాకముందే బీదర్, గుల్బర్గా, రాయచూర్, నాందేడ్, జాలా, పర్భని, ఔరంగాబాద్ వంటి ఏడు జిల్లాల తో దేశంలోనే నెంబర్ వన్ ఆర్థిక పరిపుష్టితో ఉండేదని గుర్తు చేశారు. ఆ తర్వాత ఆంధ్రాలో విలీనం చేసుకున్న ఇక్కడి వనరులను దోచుకుని అన్ని రకాల దోపిడీ చేసి నేడు హైదరాబాద్ ఆస్తులలో వాటా అడగటానికి ఎలాంటి హక్కులు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని తెలంగాణ వాదులను దూరం చేసి, వాదం ఏనాడు ప్రాతినిధ్యం వహించని రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్కులతో చర్చలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, పబ్బతి శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, గంగోజి, సుధాకర్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినం



నవతెలంగాణ-వంగూరు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను వంగూరు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతకుంట్ల నిరంజన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాల వర్గీకరణకై మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలు సామజిక సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూనే ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీకరణ తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జంతుక బాలస్వామి, ఉపాధ్యక్షులు అయినాలా రమేష్, డాక్టర్ గణేష్, కల్వకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు నాగేంద్రబాబు, సభ్యులు అశోక్, టీంకు, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ తెలిపారు. త్యాగాల పునాదుల మీద ఎస్సీ ఏ బీ సీ డీ వర్గీకరణ సాధిస్తామని పేర్కొంటూ, మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు నిర్వహించామని తెలిపారు. 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎమ్మార్పీఎస్ అనేక ప్రజోపయోగ పోరాటాలు నిర్వహించిందని, అందులో భాగమే ఆరోగ్యశ్రీ, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంపు, ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లు రిజర్వేషన్ లాంటి ఎన్నో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు అమలు చేయడంలో విజయం సాధించిందన్నారు. రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సమాజంలో పేదల కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ కర్నె పరమేష్ మాదిగ, గుడిపల్లి రవి, నలగంటి నాగన్న మాదిగ, భీమ్ రాజు మాదిగ, బోనాసి రాజు మాదిగ, వెంకటస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ హుండీ ఆదాయం రూ.60వేలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవతను ఆదివారం భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. హుండీ ఆదాయం 60వేలు రూపాయలు, 30వేలు మంది భక్తులు మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీసుకున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఆలయ ఈవో రామేశ్వర శర్మ తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో మండలంలోని కొండారెడ్డిపల్లి గేటు నుండి పోల్కంపల్లి వరకు ఎన్ఎచ్ 765 ఫోర్‌లైన్ రోడ్డు నిర్మించడానికి ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీఎం సోదరుడు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎనుమల కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే వంగూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దటానికి సీఎం శ్రీకారం చుట్టారన్నారు. 21 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రోడ్డును విస్తారంగా నిర్మిస్తామన్నారు. అదేవిధంగా నూతన కూలింగ్ పాల సెంటర్‌ను 2కోట్ల 50లక్షల వ్యయంతో నూతన భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. దక్షిణ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలజి సింగ్, జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండిత్ రావు, కృష్ణారెడ్డి, వేమారెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, అచ్చంపేట అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, కాంగ్రెస్ శ్రేణులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా జటప్రోలు?

- కనువిందు చేస్తున్న వాటర్ ఫాల్స్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం పర్యటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. 400ఏళ్ల క్రితం సురభిరాజవంశస్తులు నిర్మించినటువంటి వంతెన ప్రస్తుతం వాటర్ ఫాల్స్‌గా మారి పర్యటకులను ఆకర్షిస్తుంది. సెలవు రోజుల్లో ప్రజలు, చిన్నారులు వచ్చి సరదాగా గడిపి వెళ్తున్నారు. మండలంలోని పర్యటక కేంద్రాలలో జటప్రోలు ఎంతో పేరు గాంచింది. పురాతనమైనటువంటి మదన గోపాల స్వామి ఆలయం పక్కనే ఉన్న ఆగస్తేశ్వర స్వామి ఆలయం పర్యటకులను ఆకర్షిస్తున్నాయి. పర్యాటక కేంద్రంగా నిలిచినటువంటి జటప్రోలు గ్రామంలో పర్యాటకులకు అనుగుణంగా వారు బస చేసేందుకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హరిత హోటళ్లను సైతం నిర్మించారు. పక్కనే ఉన్న కృష్ణా నది 12ఏళ్లకు ఒకసారి జరిగే కృష్ణ పుష్కరాలు, మదన గోపాల స్వామి ఆలయం, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన మాసూమ్ బాబా, హజ్రత్ దుర్గేష్ ఖాదీ దర్గాలు ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకున్న గ్రామస్తులు తమ గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పరచాలని తమ గ్రామం ఎందరో కవులను, కళాకారులను అందించిందని వారి యొక్క పద్యాలు, వ్యాసాలు నేటికీ రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని వారంటున్నారు.

పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది..



జటప్రోల్ గ్రామం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. మా గ్రామంలో అనేకమైనటువంటి పర్యాటక కేంద్రాలు ఎంతో నైపుణ్యం గల శిల్ప సంపద దేవాలయాలు, కృష్ణ పరివాహక ప్రాంతంగా జటప్రోల్ గ్రామం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. వీటికి అనుగుణంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మా ఊరిని గుర్తించి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి.

- తరుణ్, జటప్రోలు గ్రామస్తుడు.

ఆదివాసి గిరిజనులను గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఆదివాసి అధికార రాష్ట్రీయ మచ్ జాతీయ అధ్యక్షులు మీడియం బాబురావు
- ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఐటీడీఏ పీఓ పోస్టు ఖాళీ
- ఈశ్వరమ్మ ఘటన, నాగన్న మృతిపై పోలీసుల దర్యాప్తు నామమాత్రం
- విద్యా, వైద్య, ఉపాధిని మరిచిన ప్రభుత్వాలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఆదివాసి గిరిజనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని ఆదివాసి అధికార రాష్ట్రీయ మచ్ జాతీయ అధ్యక్షులు (మాజీ ఎంపీ) మీడియం బాబురావు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా, కొల్లాపూర్ మండలం, మొల్లచింతలపల్లి గ్రామ పరిధిలోని చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనపై, నాగన్న మృతిపై, చెంచుల జీవన విధానంపై ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెంచులను గాలికి వదిలేశారన్నారు. వారిపైన నిత్యం హత్య కృత్యాలు జరుగుతున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. చెంచులకు ఇచ్చిన భూముల్ని చెంచుఏతరులు బలవంతంగా లాక్కుంటున్న ప్రభుత్వం కళ్లపగించి చూస్తుంది తప్ప వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోవలేదు. అలాంటి ఫలితంగానే ముల్లచింతలపల్లి ఈశ్వరమ్మపైన జరిగిన ఘటన నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఐటీడీఏ పీఓ పోస్టు ఖాళీగా ఉండటం సిగ్గుచేటన్నారు. ఈశ్వరమ్మ ఘటన, నాగన్న మృతిపై పోలీసుల దర్యాప్తు నామమాత్రంగా జరిగిందన్నారు. విద్యా వైద్య ఉపాధిని మరిచిన ప్రభుత్వాలు విద్యా లేక వైద్యం ఉపాధి అవకాశాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చెంచుల్లో విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రం లేదు. హెల్త్ సెంటర్ లేదు. పోషకాహార ప్రాజెక్టు కూడా లేదు. రక్తహీనతతో అనేకమంది చనిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లను ఐటీడీఏ పరిధిలోకి తీసుకురావాలన్నారు. చెంచులకు 10 ఎకరాల భూమి, సొంత ఇంటి నిర్మాణం, రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. ఈ సభకు అధ్యక్షతన శివ వర్మ వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమ్‌రావు, సహాయ కార్యదర్శి బండారు రవికుమార్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, దశరథం, సీఐటీయూ నాయకులు ఈశ్వర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్, బాల పేరు, జిల్లా కన్వీనర్ సలీం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారా సింగ్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బాలు నాయక్, జల్లాపురం సురేందర్, వెంకటేష్, చెంచు సేవా సంఘం అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారి మల్లయ్య, సలహాదారుడు శివ పాల్గొన్నారు.



ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న ప్రభుత్వాలు

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు
- 10ఏళ్లలో రూ.15లక్షల కోట్లు మాఫీ చేసిన బీజేపీ ప్రభుత్వం



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని, ముఖేష్ అంబానీ గౌతమ్ అంబానీ ఇతర పెట్టుబడిదారులకు 10ఏళ్లలో రూ.15లక్షల కోట్లు మొండిబకాయల కింద మాఫీ చేశారని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు తెలిపారు. పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో రెండవ రోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లాస్థాయి సామాజిక శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. సామాన్య ప్రజల నుంచి ప్రభుత్వాలు పెట్టుబడుదారులు ఏ విధంగా దోపిడీ చేస్తున్నారనే అంశంపై ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో నెట్‌వర్క్, ఎయిర్టెల్ నెట్‌వర్క్, ఇలా అనేక ప్రైవేట్ నెట్‌వర్క్ కంపెనీలు సామాన్య ప్రజల నుండి వేల కోట్లు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. జియో కంపెనీ రీఛార్జి ఫీజులు పెంచారని, దీని ద్వారా ఒక్క మే నెల ఆదాయం రూ.7500 కోట్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. జియో నెట్‌వర్క్ మార్కెట్లోకి తీసుకురావడానికి అంబానీ రూ.1170 కోట్లు బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకున్నారు. 15ఏళ్లు అవుతున్న నేటికీ బకాయిలు చెల్లించడం లేదన్నారు. అంబానికి రూ.3లక్షల కోట్లు, గౌతమ్ అంబానికి రూ.5లక్షల కోట్లు, మరో ఇతరులకు మొత్తం 10ఏళ్లలో రూ.15లక్షల కోట్లు మొండిబకాయిలు చూపిస్తూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు మాఫీ చేసిందని గుర్తు చేశారు. సహజ వనరుల సైతం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. సహజ వనరుగా భూమిలో లభించే బొగ్గు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించారు. ప్రభుత్వం సేకరించినప్పుడు టన్ను విలువ 4 వేల రపాయలు ఉంటే. ఈరోజు ప్రైవేట్ కంపెనీకి అప్పగించిన తర్వాత టన్ను విలువ రూ.30వేలకు విక్రయిస్తున్నారన్నారు. పేదలకు ఇండ్ల స్థలం ఇవ్వడానికి పాలకులకు, ప్రభుత్వాలకు ఇష్టం ఉండదు. కానీ మందుల కంపెనీలకు వేల ఎకరాలు ధారాదత్తం చేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సామాన్య ప్రజలను సొమ్మును బడా కార్పొరేట్ కంపెనీలు దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరు చైతన్యవంతమై దోపిడీ దారి నుంచి బయటపడే మార్గాలు ప్రయత్నాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న, కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు గుండె మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు దేశనాయక్, సీఐటీయూ నాయకులు ఎస్.మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఆంజనేయులు, హనుమంతు, రాజు, నిర్మల, రజిత ఉన్నారు.

ఉపాధి హామీ పనులలో అవకతవకలు

- చెయ్యని పనులకు అదనంగా రూ.3 లక్షల 60 వేలు కూలీలకు చెల్లింపు గ్రామ సభలో సామాజిక బృందం వెల్లడి
- ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై తీవ్ర విమర్శలు
- లెక్కలు తేలేకొద్దీ ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎంపీడీవో వరకు గుబులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలో 2023 మార్చి నుండి 2024 మార్చి వరకు ఒక సంవత్సర కాలానికి గాను ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సదగోడు గ్రామస్థాయిలో నిర్వహించారు.స్పెషల్ సోషల్ ఆడిట్ సిబ్బంది వారం రోజులపాటు గ్రామంలో ఇంటింటి సర్వే, పని ప్రదేశంలో తనిఖీలు నిర్వహించి ఆదివారం సామాజిక బృందం, గ్రామ పెద్దలతో కలిసి గ్రామపంచాయతీ ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్ అధ్యక్షత వహిస్తూ గ్రామ సభ నిర్వహించారు.గ్రామంలో మొత్తము జాబ్ కార్డ్స్ 333 ఉండగా అందులో 258 ఆక్టివ్ గా ఉన్నాయి.మొత్తము 465 మంది ఉపాధి కూలీలకు 23 లక్షల పై చిలుకు బడ్జెట్‌కు ఆడిట్ నిర్వహించారు. గ్రామసభ అంతా రాసబాసగా సాగింది. మొత్తం 23 లక్షల పైచిలుకు బడ్జెట్ పనులు కొనసాగగా కూలీల ఎక్స్పెండచర్,మెటీరియల్స్ కూలీలుచేసిన పని కొలతల తేడాగా ఉన్నాయని సోషల్ ఆడిట్ సిబ్బంది వెల్లడించి సుమారు 3.60 లక్షల పైచిలుకు బడ్జెట్ కూలీల పేరుమీద ఎక్కువ వెళ్లిందని వెల్లడించారు. పనులు చేయకున్నా మాస్టర్లు వేసి అధిక బిల్లులు ప్రభుత్వ నుండి వసూలు చేసినట్లు సోషల్ ఆడిట్లో వెల్లడించారు. దీంతో కాసేపు రాసబాస కొనసాగింది. ఫీల్డ్ అసిస్టెంట్ కొందరికి అనుకూలమైన వ్యక్తులకు పొలం పనులు చేసే వారికి పొలంలో కూలి పనులు చేసే వారికి ఎద్దులకు నీళు తాపడం, మేత వెయ్యటంమే కాకుండా సొంత ఇంటి వారికి కూడా పనికి రాకున్నా మస్టర్లు వేసే వారని గ్రామస్థులు గ్రామసభలో తెలిపారు.దింతోనే సైట్ మీద చేసిన పనులకు చెల్లించిన డబ్బులకు పొంతన లేకుండా తేడాలు వస్తున్నాయని అన్నారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా భారీగా అవకతవకలు జరిగాయని సోషల్ ఆడిట్ సిబ్బంది తెలిపారు.25 రకాల పనులకు చెందిన ఎంబీలు,ఆయా పనులకు చెందిన తీర్మానాలు కూడా చూపలేదన్నారు.ఈ విషయంపై మండల ప్రజా వేదికలో వివరాలన్నీ జిల్లా అధికారులు ముందు వెల్లడించనున్నట్లు సోషల్ ఆడిట్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ సుదర్శన్ గౌడ్,సోషల్ ఆడిట్ బృందం డిఆర్పి హరీష్, ఎస్ఆర్పీ ముత్తయ్యసోషల్ ఆడిట్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల స్థాయిని పెంచాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆసుపత్రి స్థాయిని పెంచడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు ఆదివారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు 300 పడకల ఆసుపత్రి సరిపోదం లేదని ఉయ్యాలవాడ మెడికల్ కళాశాల స్థాయిని పెంచి వైద్య సేవలు మరింత విస్తృతం చేసేందుకు అన్ని సౌకర్యాలు చేపట్టాలని ఆయన కోరారు

ఆగని అక్రమ ఇసుక రవాణా



నవతెలంగాణ-ఉప్పునుంతల

అక్రమ ఇసుక రవాణాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. వాల్టా చట్టవ్యతిరేకమైన కార్యకాపాలు కొనసాగిస్తున్నారు. కొందరు అక్రమార్కులు యాలా పాల లేకుండా, పర్మిషన్ లేదు. అంతేకాకుండా ఓవర్ స్పీడ్‌తో ట్రాక్టర్ వెళ్తుంటే రోడ్డుపై వెళ్లే రైతులు, వాహనదారులు భయభ్రాంతులకు గురైతున్నామని వాపోతున్నారు. ఉప్పునుంతల మండలంలోని తిప్పాపూర్ గ్రామ గేటు సమీపంలో ఆదివారం డ్రైవర్ అతి వేగంతో ట్రాక్టర్ నడుపడంతో అది చూసిన స్థానికులు ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే రైతులకు, వాహనదారుల ప్రాణాలకు ముప్పు ఉందన్నారు. అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను అరికట్టాలని డిమాండ్ చేశారు.

నిరుపయోగంగా చేతి పంపు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడుమాన్ దీన్నే గ్రామంలో చెడిపోయి వాడుక లేక నిరూపయోగంగా ఉందని ఈ చేతిపంపును మన మరమ్మత్తు చేసి వాడుకలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ చేతిపంపులో నీరు పుష్కలంగా ఉందని కానీ ఎవరు పట్టించుకోకపోవడంతో చేతి పంపు నిరూప యోగంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చేతిపంపును మరమ్మతు చేసి వాడుకలోకి తేవాలని, నేటి సౌకర్యం సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వెంకటరాముడుకు జడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడుమాన్ దీన్నే గ్రామానికి చెందిన గోపుల వెంకట రాముడు ప్రమాదవశత్తు క్రిందపడి కాలు ప్యాక్చరయ్యి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఆస్పత్రికి వెళ్లి బాధితుని పరామర్శించి, వైద్యులను అతని స్థితి అడిగి తెలుసుకొని బాధితులకి ధైర్యం ఇచ్చారు. ఆమెతో పాటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టే గాల్ రెడ్డి, వార్డు మెంబర్ చటమోని రేణుక రాముడు, తదితరులు పాల్గొన్నారు.

10న లీగల్ లిట్రసి క్యాంఫ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఈనెల 10న బుధవారం ఉదయం 9 గంటలకు లీగల్ లిట్రసి క్యాంపును నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్ కోర్టు సీనియర్ అసిస్టెంట్ బోగు హరికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా సివిల్ జడ్జ్ నడిబొట్టు శ్రీనిధి హాజరవుతారై అక్షరాస్యత, న్యాయ వ్యవస్థ అంశాలపై విపులంగా వివరిస్తారని, అందుకోసం మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అవగాహన పెంపొందాలని ఆయన కోరారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామ సమీపాన వేప చెట్టుకు వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి బల్మూరు పోలీసులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి(39) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా మానసిక స్థిమితం లేక తిరుగుతున్నాడని, ఈనెల 4న కల్వకుర్తిలోని తన బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని వెళ్లినట్లు తెలిపారు. 5న కల్వకుర్తి నుండి బయలుదేరి ఎక్కడికి వెళ్లాడో తెలియక తాము వెతుకుతున్నామని, ఆదివారం బల్మూరు పోలీసులు తమకు ఫోన్ చేయడంతో వచ్చి చూడగా మా తమ్ముడు మృతి చెంది ఉన్నట్లు, అతడు నా తమ్ముడు యాదగిరి అని ఫిర్యాదుదారుడు మృతుని అన్న శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడు గతంలో ఫోటోగ్రాఫర్‌గా పని చస్తూ ఉండేవాడని తెలిపారు. మృతునికి భార్య, పిల్లల విషయానికి సంబంధించి ఫిర్యాదుదారుడు ఏమి పేర్కొనలేదు. పోలీసులు కూడా ఈ విషయమై ఏమి చెప్పలేదు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







భక్తిశ్రద్ధలతో మొహర్రంను జరుపుకోవాలి

• మక్తల్ , మరికల్ ఎస్ఐలు

మక్తల్ / మరికల్ : మొహర్రంను ఉత్సవాలను ప్రజలు కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి , మరికల్ ఎస్ఐ 2 కృష్ణయ్య సూచించారు. ఆదివారం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి , మరికల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ 2 కృష్ణయ్య ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సంఘ సమావేశం వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొహర్రం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పర మత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్‌తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ , ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రేపు మరికల్‌లో పోచమ్మ బోనాలు

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మరికల్ పట్టణంలో పోచమ్మ (బోనాల) పండుగ మంగళవారం నిర్వహించుటకు మరికల్ మల్లికార్జున యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు సమక్షంలో ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మరికల్ మండల అన్ని కుల సంఘాలు నాయకులు చర్చించడం జరిగిందని పట్టణంలోని అన్ని కుల సంఘాల నాయకులు తెలిపారు. పట్టణ వివిధ కుల సంఘం పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

ప్రమాదకరంగా మురుగు కాల్వ బ్రిడ్జి

• పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో ప్రయాణికులు



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండలం జిన్నారం గ్రామంలో 8వ వార్డులో మురుగు కాల్వ బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. దీంతో ఎప్పుడు ఏప్రమాదం ముంచు కొస్తుందోనని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి సమయంలో కొందరు ద్విచక్ర వాహన దారులు కింద పడి గాయాలపాలైన సంఘటనలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బ్రిడ్జి మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నుంచి తప్పించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

డోలారోరణంలో ఎమ్మెల్యే

మక్తల్ : మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వరా ఫంక్షన్ హాల్లో ఎల్లప్ప టీచర్ మనువడు అద్విక్ ఆర్య డోలారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రకాంతగౌడ్ తదితరులు పాల్గొన్నారు .



రెండోరోజు కొనసాగిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట శనివారం ప్రారంభమైన అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరింది. అంగన్వాడీలకు మెరుగైన రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, జూలై 6 నుంచి అంగన్వాడీల రిలే దీక్షలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం అంగన్వాడీలకు పూలదండ వేసి దీక్షలను ప్రారంభించారు. ప్రభుత్వం దిగి వచ్చేదాకా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయన్నారు. రెండోరోజు నిరాహార దీక్షలో పద్మమ్మ, దొడ్ల పద్మమ్మ, నర్సింగమ్మ, మౌలానాబి, తిమ్మమ్మ, సాకలి బాలమ్మ, తిప్పమ్మ, లక్ష్మమ్మ, నర్సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోర్కెల దినాన్ని..జయప్రదం చేయండి : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మికుల కోరికల దినాన్ని జయ ప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా సాగించిన సంస్కర ణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు కార్మికులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను వేగంగా అమలు పరచడానికి నిర్ణ యాలు తీసుకుంటున్నదని, దీనికి వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా ఉండి పోరా డాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని గత కొన్ని దశాబ్దాలుగా కార్మిక సంఘాల పోరాటాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా పోరాడి సాధించుకున్న చట్టాలన్ని రద్దు చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల ఈపీఎఫ్ బకాయిల చెల్లింపులో యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారని, దీంతో యాజమాన్యాలకు లా భాలు కార్మికులపై భారాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ సంస్థలను లీజుకు ఇవ్వడం, అమ్మేయడం ప్రైవేటీకరణ చేయడం లాంటివి మరింత వేగ వంతం చేస్తామని ప్రకటించారని అన్నారు.దీంతో మొత్తం ప్రభుత్వ రంగం నిర్వీర్యమై యువత ఉపాధి అవకాశాలు సన్నగిల్లి , సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నారని విమర్శించారు. లక్షల కోట్ల ఆదాయం ఆస్తులు ఉన్న ఎల్ఐసీ రైల్వే వంటి జాతీయ సంస్థల ప్రైవేటీకరణతో యువత కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైయర్ పిం ఛన్ చెల్లింపు, అమలు ఓపీఎస్ రద్దు, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తింపు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నోరు మెదపడం లేదని ఈ సందర్భంగా విమర్శి ంచారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగే ధర్నా కార్యక్ర మాల్లో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూజిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్‌నరసింహ , నాయకులు బాలకృష్ణ , రంగన్న , ఆంజనే యులు, రామ కృష్ణ , వీరేష్ , తిరుపతన్న , వెంకటేష్ , ఆది , భాస్కర్ , కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





హాస్టళ్లలో సరైన సదుపాయాలు కల్పించాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

హాస్టళ్లలో సరైన సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అలాగే హాస్టల్‌లోని విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ నాయకులు భోజనం చేసి పరిశీ లించారు. హాస్టల్‌లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అలాగే హాస్టల్‌లో విద్యా ర్థులకు తాగు నీటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీరు లేకపోవడంతో రోగాల బారిన పడేఅవకాశాలున్నాయని , వెంటనే విద్యార్థులకు తాగునీరు అందించాలన్నారు . అలాగే హాస్టల్‌లో సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులకు పెట్టెలు పెట్టుకోవటానికి ఇబ్బంది కరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సరైన మూత్రశాలలు లేక అక్కడ కలుషితం ఏర్పడడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.అలాగే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికి హాస్టల్‌లో సీట్లు కల్పించేలా చూడాలని కోరారు.ఎస్సీ, బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ సీట్లు కల్పించాలనిడిమాండ్ చేశారు. దీనిపై జిల్లా సంక్షేమ శాఖ అధికారులు స్పందించి హాస్టల్‌లోని విద్యా ర్థులను సమస్యలను అడిగి తెలుసుకొని, హాస్టల్‌లో నెల కొన్న సమస్యలను పరిష్కరి ంచాలని , లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హన్మేష్ ,వీరేష్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి

• బోదిగెలి శ్రీనివాస్



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను వెంటనే మంజూరు చేయాలని నారాయణ పేట జిల్లా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు బోదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మరికల్ ప్రధాన కుడాలి అయినప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మరికల్ మండలం పక్కన ఉన్న ధన్వాడ, దేవరకద్ర మండలాల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఉన్నాయని, మరి మరికల్‌కు మాత్రం జూనియర్ కళాశాల లేకపోవడం ప్రజా ప్రతినిధుల వైఫల్యమే కారణమని అన్నారు. నారా యణపేట ఎమ్మెల్యే వెంటనే స్పందించి మరికల్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం..

• గట్టు మాజీ జెడ్పీటీసీ బస్సు శ్యామలహనుమంతునాయుడు



నవ తెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని, పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు.మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతోనే ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధ్యక్షులు, కేసీఆర్ ,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.నడిగడ్డలో 2028లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగర వేస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో నియోజకవర్గ ఇన్‌చార్జీగా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మోనేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రశంసాపత్రాల అంతజేత

మక్తల్ : గత నెల 30న, హైదరాబాద్ గౌలిపుర ప్లే గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి తగ్గాఫ్ వార్ క్రీడా ఎంపికలో మక్తల్ ఎస్.సి గర్ల్స్ హాస్టల్ బాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించారు. ఆదివారం మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్, యస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి , కృష్ణ ఎస్.ఐ ఎండీ.నవీద్ సర్టిఫికెట్ అందించి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి , విశ్రాంత పీఈటీ బీ.గోపాలం మాట్లాడుతూ జతీయ స్థాయి తగ్గా ఆఫ్ వార్ పోటీలకు తొమ్మిది మంది బాలికలు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు ఈ నెల మూడు నుంచి ఐదు వరకు తమిళనాడు రాష్ట్ర తిరుచన్‌గోడ్ లో జరిగిన జాతీయస్థాయి తగ్గాఫ్ వార్ క్రీడలలో తొమ్మిది మంది బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. తగ్గ ఆఫ్ వార్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు హరిశంకర్ గుప్తా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు. జాతీయస్థాయిలో పాల్గొన్న బాలికలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర తగ్గాఫ్ వార్ అసోసియేషన్ కన్వీనర్ ఎం.బ్రహ్మానందం, జిల్లా డీవైఎస్ఓ వెంకటేష్ శెట్టి, జిల్లా తగ్గ ఆఫ్ వార్ అధ్యక్షుడు తాన్ సింగ్, విశ్రాంత పీఈటి బి.గోపాలం, నిర్వాహణ కార్యదర్శి సి.అమరేష్ అభినందించారు.



ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగా - గట్టు /ధరూర్

గట్టు, ధరూర్ మండల కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్క రించారు. అలాగే ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు, ధరూర్ మండలంలోని నీలహళ్లి పంచాయితీ కార్యదర్శి రాము మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రూపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం అన్నారు. ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే ఎస్సీ 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గట్టు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసినట్లు పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరాని తనం అసమానతలు రూపు మాపుటకు ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం అని పేర్కొన్నారు. ఆత్మగౌరం హక్కులకు పోరా డుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30ఏళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గట్టు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అందులో భాగంగానే కేక్ కటింగ్ చేసినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న ఈ సమాజంలో ఈ సమా జంలో మాదిగ ప్రజలు కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే అది కేవలం మందకృష్ణ మాదిగ పుణ్యమే అని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాం గులకు, పింఛన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిదని, అదేవి ధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరా బాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆ నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు మందకృష్ణ మాదిగ ఎనలేని కృషి చేశారన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు వర్తిస్తున్నాయంటే అది కేవలం మందకృష్ణ మాది పుణ్యమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మందకృష్ణ మాదిగకి ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, ఎమ్మార్పీఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మాని యేలు మాదిగ, చాగదని తిమ్మన్న మాదిగ,పెద్ద సామేలు, సుదర్శన్, దాని యేలు, సీమోను, మధు, రాజు, ప్రవీణ్, యువరాజు, బండారి ప్రవీణ్ , జగన్, మన్యం, జగనాథ, పవన్, రంగస్వామి, నర్సింహులు, పుచ్చు నర్సింహులు, డ్రైవర్ జమ్మన్నసురేష్, బుచ్చి నర్సింహులు,కొమ్ము రంగస్వామి,రెలింగ్, శివ,తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా ధోని జన్మదినం



మక్తల్ : మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలో ఆదివారం వన్డే ప్రపంచ కప్, టీ 20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలు గెలిపించిన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని 43 వ జన్మదినాన్ని న్యూ శాంతినికేతన్ విద్యార్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శశికాంత్ గౌడ్, భాను ప్రసాద్, సాయి కృష్ణ, జశ్వంత్, అరున్, చరణ్య ప్రణీత రెడ్డి, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

